



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-08-2025,సోమవారం

## సూపర్ సిక్స్ పథకాల పై సూచనలు

**.పథకాల అమలుపై పార్టీ నాయకులకు చంద్రబాబు సూచనలు."అన్నదాత సుఖీభవ" పథకం అమలు**



**విజయవాడ, ఆగస్టు16:** తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక సూచనలు చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా ఎదుర్కోనాలని ఆదేశించారు. ప్రజల్లో వాస్తవాలను స్పష్టంగా తెలియజేయడం ద్వారానే ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై సమీక్ష రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలు తీరుపై సీఎం చంద్రబాబు పార్టీ శ్రేణులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న స్పందనను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ" పథకం అమలు వివరాలు, ఆ పథకం ప్రచారం కోసం నిర్వహించిన ర్యాలీలపై ఆయన సమీక్షించారు. స్త్రీశక్తి పథకంపై విశేష స్పందనఉచిత బస్సు ప్రయాణం రాష్ట్రవ్యాప్తంగా విశేషమైన ప్రజాదరణ పొందుతోందని పార్టీ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా లాభపడటమే కాక, సమాజంలో వారి ఆత్మవిశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన చంద్రబాబు, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడంలో ఈ పథకాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వైసీపీ తప్పుడు ప్రచారం పై ఆగ్రహంపార్టీ వర్గాలు ముఖ్యమంత్రికి వైసీపీ, అనుబంధ మీడియా ఉచిత బస్సు పథకం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తోందని వివరించాయి. దీనిపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఈ రకాల ప్రచారాన్ని తిప్పికొట్టాలని, వాస్తవాలను ప్రజల్లోకి చేర్చాలని సూచించారు. తప్పుడు ప్రచారం >>2

## పేట్ బషీరాబాద్ సరోగసి కేసు సంచలనం



**హైదరాబాద్ఆగస్టు18(పేట్ బషీరాబాద్):**రెండు తెలుగు రాష్ట్రాల్లో సరోగసి కేసులు వేల సంఖ్యలో వెలుగులోకి వస్తుండటం, అటూ అధికారులను ప్రజలను ఆశ్యర్యానికి గురిచేస్తుంది. ఈ నేపథ్యంలో పోలీసులు వారి కర్తవ్యాన్ని నిర్వహిస్తూ, ముందుకు దూసుకెళ్లున్నారు. తాజాగా మేడ్చల్ సరోగసి కేసును సుమోటో కేసుగా తీసుకుని పేట్ బషీరాబాద్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పేట్ బషీరాబాద్ పరిధిలో వెలుగులోకి వచ్చిన సరోగసి రాకెట్ కేసు దర్యాప్తు వేగం అందుకుంది. ఈ కేసులో నిందితురాలు లక్ష్మి. ఆమె కుమారుడు నరేందర్ రెడ్డి పలు ప్రైవేట్ ఆస్పత్రులకు ఏజెంట్లుగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పేట్ బషీరాబాద్ పోలీసులు పలు ప్రముఖ ఆస్పత్రులు, ఫెర్టిలిటీ సెంటర్లకు నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు హెల్త్ హాస్పిటల్, లక్స్ హాస్పిటల్, అను టెస్ట్ ట్యూబ్ సెంటర్, ఈవీఎఫ్ ఐవిఎఫ్ సెంబర్, ఫర్డ్ కేర్, శ్రీ ఫెర్టిలిటీ, అమూల్య ఫెర్టిలిటీ సెంటర్లకు శనివారం నోటీసులు అందజేశారు. ఇంకా వెలుగులోకి రాబోయే అంశాలు. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సరోగసి ముఠా ఈ ఆసుపత్రుల ద్వారా దందా కొనసాగించిన అమాశాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై స్పష్టత కోసం ఆయా ఆసుపత్రుల యాజమాన్యానికి నోటీసులు పంపినట్లు సమాచారం. దర్యాప్తు కొనసాగుతున్న దశలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కొందరి ఆర్థిక అవసరాలు, ఇబ్బందులను, మరొకరి సంతాన సాఫల్యత కలను క్యాష్ చేసుకుంటున్నాయి. భర్తప్రాణాలను రక్షిందుకునేందుకు సరోగసికి ఒప్పుకుంటే. మరొక యువతి కుటుంబ అవసరాల కోసం అండం డొనేట్ చేసేందుకు ఒప్పుకుంది. ఇలాంటి అనేక విషయాలు సరోగసి అక్రమ దందా కేసులో వెలుగులోకి వస్తున్నాయి. కిడ్నీ ఆపరేషన్ కోసం సరోగసి అక్రమదందా కేసులో గర్భవతిగా ఉన్న ఒమహిళ తన భర్త ప్రాణాలు కాపాడుకునేందుకు సరోగసికి ఒప్పుకున్నట్లు తెలుస్తుంది. ఇతర రాష్ట్రం నుంచి వచ్చిన ఈమెకు ఇప్పటికి ఇద్దరు పిల్లలున్నారు. అండానికి రూ.10 వేలు భర్తకు రెండు కిడ్నీలు పాడవడంతో ఆపరేషన్ వేయాల్సి ఉంది. ఎవరూ సహకరించక పోవడంతో ఆమె సరోగసిదందా చేస్తున్న నారెద్దుల లక్ష్మీసంప్రదించింది. >>2

## రానున్న 24 గంటల్లో తెలంగాణకు భారీవర్షాలు.



**హైదరాబాద్, ఆగస్టు18:** వాతావరణశాఖ తాజాగా తెలంగాణలో రాబోయే 24 గంటల్లో భారీ వర్షాల హెచ్చరికను జారీ చేసింది. ఈ వర్షాలు కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలుగా మారే అవకాశం ఉన్నదని అధికారులు స్పష్టం చేశారు. ఇటీవల జమ్మూకశ్మీర్, హిమాచల్, ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్టులను చూశాం. మెరుపు వరదలు విరుచుకుపడడం గమనించాం. క్షణాల్లోనే వందలమంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. అలాగే తెలంగాణలోని పలు జిల్లాలు ఇప్పటికే రెడ్ మరియు ఆరెంజ్ అలర్ట్‌లో ఉన్నాయి. ముఖ్యంగా గద్వాల, మహబూబ్ నగర్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ మరియు వనపర్తి జిల్లాలు అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. అల్పపీడనం కారణంగా వర్షాలు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తెలంగాణలో వర్షాలు కురిపించే ప్రధాన కారణంగా చెప్పబడుతోంది. ప్రకారం, అల్పపీడనం పశ్చిమవాయవ్య దిశలో కదులుతూ, రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉంది. దీని ప్రభావం మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా మరియు ఉత్తరాంధ్ర తీరాలను కూడా చేరే అవకాశం ఉంది. ఈ వాతావరణ పరిణామాలు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు మరియు స్థానిక వరదలు వచ్చే అవకాశాన్ని పెంచుతాయి. హెచ్చరికల వివరాలు వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, వాతావరణ శాఖకొన్ని జిల్లాలకు రెడ్‌అలర్ట్ జారీచేసింది. భద్రాద్రికొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాలు ఈఅలర్ట్‌లో ఉన్నాయి. ఈ జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ఆరెంజ్ అలర్ట్‌జారీ చేశారు. >>2

## అవసరానికి మించి రైతులు యూరియా కొనవద్దు: తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, ఆగస్టు18:** రాష్ట్రంలోయూరియా అమ్మకాలపై నిరంతరం నిఘా ఉంచాలని వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. యూరియాను వ్యవసాయానికి కాకుండా, ఇతర అవసరాల కోసం మళ్లించకుండా టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. 5.32లక్షల టన్నుల యూరియా సరఫరాహైదరాబాద్లోని సచివాలయంలో మాట్లాడుతూ అవసరాలకు మించి యూరియాను కొనుగోలు చేయడం మానుకోవాలని రైతులకు సూచించారు. రాష్ట్రానికి యూరియాను సరఫరా చేయడంలో కేంద్రం విఫలమైందన్నారు. కేంద్రం కేటాయించిన 9.80లక్షల టన్నుల యూరియాలో ఇప్పటి వరకు కేవలం 5.32 లక్షల టన్నుల యూరియాను మాత్రమే సరఫరా వేసిందని, దీంతో 2.69 లక్షల టన్నుల లోటు ఏర్పండిందని చెప్పారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో 78 రోజులు ఉత్పత్తి జరగక పోవటంవలన రాష్ట్రానికిసరఫరా కావాల్సిన యూరియాలో పెద్దలోటు ఏర్పడిందని అన్నారు. అంతేకాకుండా దిగుమతి ద్వారా కావాల్సిన యూరియాలో, కొన్ని నెలలలో కొన్ని కంపెనీలు అసలు సరఫరాలే చేయలేదన్నారు. ఇతర రాష్ట్రాలలో కూడా యూరియా కొరత రాష్ట్రంలోనేకాకుండా మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లాంటి రాష్ట్రాలతో పాటు, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బిహార్, హర్యాన, పంజాబ్ లాంటి రాష్ట్రాలలో కూడా యూరియా కొరత ఉందని వెల్లడించారు. రాష్ట్రంలో సీజన్ ముందుస్తుతో మొక్కజొన్న లాంటి పంటలు అధికంగా సాగు వేయడం వల్ల ఈ సంవత్సరం గతం కంటే యూరియా అమ్మకాలు అధికంగా జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని నల్గొండ, గద్వాల, కరీంనగర్, నిజామాబాద్, పెద్దపల్లి లాంటి జిరాల్లో గత సంవత్సరంతో పోలిస్తే అధికంగా అమ్మకాలు జరిగినట్టు తెలిపారు. ప్రతి నౌక నుండి అదనంగా 20 వేల టన్నుల యూరియాను కేటాయించే విధంగా కేంద్రప్రభుత్వ అధికారులకు లేఖలు రాయాల్సిందిగా ఆదేశించారు. ఈసమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి నండ్రావు, డైరక్టర్ గోపి గారు, హెచ్ఏసీఏ, మార్క్ ఫెడ్, ఆగ్రోస్ ఎంపీలు చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, రాములు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద మద్దతుదారులపై కఠిన చర్యలు - మంత్రి సత్యకుమార్



**ధర్మవరం(సత్యసాయిజిల్లా), ఆగస్టు18:**శ్రీ సత్యసాయి జిల్లాధర్మవరంలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రవాద అనుమానితుల అరెస్టు ఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాలను పరిశీలించి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. కేంద్ర నిఘాసంస్థలఆధారాలు, స్థానికపోలీసుల అప్రమత్తతతో ఈఅరెస్టులు జరిగినట్టు తెలిపారు. ఉగ్రవాద సంబంధాలున్న అనుమానితుడి అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగుతోందని ఆయన స్పష్టంచేశారు. ఈ నేపథ్యంలో కుట్రకోణం ఉన్న అవకాశాన్ని విస్మరించలేమని పేర్కొంటూ, ధర్మవరంలో ప్రశాంతతను చెడగొట్టే అలజడులు సృష్టించాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మవరం శాంతియుత వాతావరణాన్ని భంగపరచేయత్నాలనుఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాద మద్దతుదారులపై కఠిన చర్యలు తీసుకుంటాయని. ప్రజలుప్రశాంతంగా ఉండాలని, అలజడులకు తావివ్వకూడదని విజప్తి చేశారు. ఈఘటనపై మరిన్ని వివరాలు అధికారిక నిఘాసంస్థల నివేదికల ద్వారా త్వరలో వెలుగులోకి వస్తాయని. అప్పటి వరకు ఊహాగానాలకు తావివ్వకుండా, సహనంతో ఉండాలని ప్రజ్నలదరినీ కోరారు. అంతేకాక, ధర్మ వరం ప్రజల భద్రత, సమాజంలో శాంతివాతావరణాన్ని కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత అన్నారు మంత్రి యాదవ్. ఇక పోలీసులు కేసు నమోదు చేసి బ్యాంకు ఖాతాదారులను అరెస్టు చేసే సమయానికి నేరాలకు పాల్పడిన వారు ఉడాయిస్తున్నారు. ఎవరికి పడితే వారికి బ్యాంకు ఖాతాలు, ఆధార్ కార్డులు, డెబిట్ కార్డులు ఇవ్వకూడదని వారు హెచ్చరిస్తున్నారు. అనంతరం వారి నమ్మకాన్ని చూరగొని ఆధార్ కార్డులు.



## భారత్‌పాక్ కాల్పుల విరమణపై ట్రంప్ వ్యాఖ్యల్ని సమర్థించిన రూబియో

**వాషింగ్టన్, ఆగస్టు16:**భారత్ పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణకు తానే కృషిచేశానని, లేకపోతే రెండు దేశాలమధ్య భీకరయుద్ధం జరిగేదని ట్రంప్‌చేస్తున్న పదేపదే వ్యాఖ్యల్ని అమెరికా విదేశాంగ కార్యదర్శి మర్కో రూబియో సమర్థించారు. అంతేకాదు ఆయన కీలక వ్యాఖ్యల్నికూడా చేశారు. ఇండియా, పాక్ మధ్యపరిస్థితిని అమెరికా, ప్రతిరోజూ నిశితంగా పరిశీలిస్తోందని రూబియో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఈ రెండు దేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో అమెరికా పాత్ర గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సరైనవేనని రూబియో అన్నారు. భారత్ ఖండిస్తున్నా మారని అమెరికా వైఖరి అమెరికా చేసిన ఈ మధ్యవర్తిత్వపు ప్రకటనలను భారత్ ఇప్పటికేఖండించింది. రెండు దేశాలమధ్య శాంతిని నెలకొల్పడంలో ఎలాంటి మూడవపక్షం జోక్యం లేదని భారత్ స్పష్టం చేసింది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఒక ప్రకటన చేస్తూ, కాల్పుల విరమణ ఒప్పందం కేవలం ఇరు దేశాల మిలిటరీ, డైరెక్టర్స్ జనరల్స్ మధ్య జరిగిన చర్చల ద్వారానే సాధ్యమైందని తెలిపారు. విదేశీ ప్రమేయం లేదని ఆయన >>2

## మధ్యవర్తిత్వమే వివాదాలకు పరిష్కారం: హైకోర్టు న్యాయమూర్తి



హన్మకొండ:మధ్యవర్తిత్వం అనేది కక్షిదారులు ఐచ్ఛికంగా సహకరించుకొని వివాదా లను పరిష్కరించుకొనే ఒక ప్రక్రియ హైకోర్టు న్యాయ మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ పి.సామ్ కోషి అన్నరు. మధ్యవర్తిత్వం ద్వారా కోర్టులలోని కేసులను గణనీయంగా తగ్గియాలని హైకోర్టు న్యాయమూర్తి పి.సామ్ కోషిపిలుపునిచ్చారు. న్యాయ వాదులకు 40గంటలశిక్షణా కార్యక్రమంలో హైకోర్టు జస్టిస్‌ఉమ్మడి వరంగల్‌జిల్లా జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, మహబూబబాద్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవా సంస్థలు గుర్తించిన మధ్యవర్తిత్వం భావన, సాంకేతికతలపై సాధికారత పొందిన న్యాయవాదులకు 40గంటల శిక్షణా కార్యక్రమం వివరణ కార్యక్రమంలో హైకోర్టు జస్టిస్ పాల్గొన్నారు. హన్మకొండ సుబేదారిలోని డి.సి.సి. బ్యాంక్లో జస్టిస్ పి.సామ్మి, హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ కార్యనిర్వాహక ఛైర్మన్‌మాట్లాడుతూ. మధ్యవర్తిత్వం ప్రపంచీ కరించబడిందని, మధ్యవర్తిత్వం కోర్టులభారాన్ని చాలావరకు తగ్గిస్తుందని వ్యక్తం చేశారు. శిక్షణపొందిన మధ్యవర్తులు వారి అపారమైన అనుభవంతో న్యాయవాదులను మధ్యవర్తిగా మెలకువలు నేర్పుతారని సూచించారు. మధ్యవర్తిత్వం ద్వారా సమయం, డబ్బు ఆదామధ్యవర్తిత్వం మొత్తం చట్టపరమైన ప్రక్రియ ద్వారా వెళ్ళకుండానే పార్టీలవివాదాలను పరిష్కరించడానికి అవకాశాలనుఅందిస్తుంది. కార్పొరేట్లు, వ్యాపారాలు, కంపెనీలు మొదలైనవన్నీ వారి వివాదాల పరిష్కారం కోసం మధ్య వర్తిత్వాన్ని ఆశ్రయిస్తున్నారు అనితెలిపారు. మధ్యవర్తిత్వం మరియు రాజీఅనేది రెండుపార్టీల మధ్యవివాదాన్ని పరిష్కరించడానికి సమర్థవంతమైన సాధనం, జరువైపుల నుండి ఎటువంటి బాహ్య ఒత్తిళ్లు లేకుండా వారి వివాదాలను పరిష్కరిం చుకోవడానికి వారికి ఒక వేదికను అందిస్తుంది. అని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుంది మరియు వారి మధ్య శాంతి మరియు సామరస్యాన్ని తెస్తుంది. ఇ కక్షిదారులకు చాలా ప్రయోజనం చేకూరుస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో మధ్యవర్తిత్వం వేగంగా అభివృద్ధి చెందడానికి ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు సేవలను అందించాలని సూచించారు. ఈ 40 గంటల శిక్షణ కార్యక్రమాన్ని న్యాయవాదులు సద్వినియోగ పరచుకొని, మెళకువలు నేర్చుకొని కోర్టులలోని కేసుల కక్షిదారులను మధ్యవర్తిత్వం ద్వారా రాజీ కుదుర్చుకునే విధంగా ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జె శ్రీనివాసరావు మాట్లాడుతూ"కక్షిదారులు తమంతట >>2



## అమెరికా సిటిజెన్‌షిప్ పై కొత్త రూల్స్

**వాషింగ్టన్, ఆగస్టు18:** అమెరికా పౌరసత్వం పొందాలనుకునే వారికి ఒక ముఖ్యమైన మార్పు. ఇకపై కేవలం నేరచరిత్ర లేకపోతే సరిపోదు, దరఖాస్తుదారుల మంచినైతిక ప్రవర్తన (గుడ్ మోరల్ క్యారెక్టర్)ను సమగ్రంగా అంచనా వేయాలని ప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేసింది. దరఖాస్తుదారుడి మొత్తం ప్రవర్తన, సమాజంలో వారి జీవనశైలిని కూలంకషంగా పరిశీలించిన తర్వాతే పౌరసత్వ దరఖాస్తుపై నిర్ణయం తీసుకుంటారు. అమెరికాలోని చట్టబద్ధమైన వలసల వ్యవహారాలను పర్యవేక్షించే యునైటెడ్ స్టేట్స్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ఈ మేరకు గత శుక్రవారం ఒక విధాన మార్గదర్శకాన్ని జారీ చేసింది. పౌరసత్వం కేవలం దేశంలో నివసించే హక్కు మాత్రమే కాదని, సమాజంలో ఒక బాధ్యతాయుతమైన సభ్యుడిగా ఉండటంకూడా ముఖ్యమని యూఎస్‌సీఐఎస్ స్పష్టం చేసింది. పౌరసత్వ దరఖాస్తు పరిశీలన అనేది దరఖాస్తుదారుడు తప్పులు చేయలేదని నిర్ధారించడం మాత్రమే కాదు. వారి ప్రవర్తన, సామాజిక నియమాల పట్ల వారి నిబద్ధత, సమాజానికి వారు చేసిన మంచి పనులను కూడా అంచనా వేయడం"అని ఆ ప్రకటనలో వివరించింది. ఇకపై అధికారులు సంపూర్ణ మదింపు పద్ధతిని అమలు చేస్తారు. అంటే, దరఖాస్తు దారుడిలో ఉన్నసానుకూల, ప్రతికూల అంశాలను రెండింటినీ పరిగణనలోకి తీసుకొని తుదినిర్ణయం తీసుకుంటారు. ఈ పద్ధతిలో, నిలకడైన ఉద్యోగం, సకాలంలో >>2

## బాబోయ్ కుక్కల దాడిలో 9 మందికి గాయాలు



**వికారాబాద్, ఆగస్టు16:** ఇటీవల మనుషులపై ప్రత్యేకంగా, కుక్కల దాడులు పెరుగుతున్నాయి. ఓ వ్యాపారవేత్త, కుక్కల బారిన పది మరణించిన సంఘటనతో, సుప్రీంకోర్ట్ వీధులలో, కుక్కల లేకుండా, చేయాలనీ ఆదేశించింది. దీంతో, రాహుల్ గాంధీతో పాటు, పలువురు సెలెబ్రెటీస్ సుప్రీంకోర్ట్ తీర్పును మరోసారి పరిశీలించాలని, కోరిన విషయంవిదితమే, దీని పై స్పందించిన >>2

## సూపర్ సిక్స్ పథకాల పై సూచనలు

>> కొనసాగితే, ప్రజలు తప్పుదారి పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు.నేతలకు ముఖ్య సూచనలు పథకాల అమలులో ఎమ్మెల్యేలు, మంత్రులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా మమేకం అవుతూ,పథకాల లాభాలను వివరించాల్సిన అవసరం ఉందనిచెప్పారు.ప్రజలతో మమేకం అవ్వడం ద్వారానే ప్రభుత్వ పథకాలకు విశ్వసనీయత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## మధ్యవర్తిత్వమే వివాదాలకు పరిష్కారం: హైకోర్టు న్యాయమూర్తి

>> తామే వాళ్ల కోపతాపాలను వదిలిపెట్టుకొని, సమస్యలను పరిష్కరించే విధంగా మధ్యవర్తిత్వం పనిచేస్తుందని తెలిపారు. మధ్యవర్తిత్వం అత్యధిక వివాదాలను పరిష్కరించు కోవడానికి సహాయపడుతుంది అని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా వాణిజ్య సంబంధాలు, వ్యక్తిగత సంబంధాలు చెడిపోకుండా ఉంటుంది. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు పి.బి. నిర్మలా గీతాంబ, డాక్టర్ పట్టాభిరామా రావు ఇతర జిల్లా న్యాయమూర్తులు నారాయణ బాబు, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం. సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, బార్ కౌన్సిల్ మెంబర్లు దుస్స, జనార్ధన్, భైరపాక జయాకర్,, వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస సుధీర్, వులి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సిటిజెన్షిప్ పై కొత్త రూల్స్

>> పన్నులు చెల్లించడం, కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడం,సమాజ సేవలో పాల్గొనడం వంటివి సానుకూల అంశాలుగా పరిగణించబడతాయి.ఈ విషయాల్లోజాగ్రత్త లేకపోతే మీపై అనర్హత అదే సమయంలో,పౌరసత్వానికి అర్హతను కోల్పోయే అంశాలపై మరింత లోతుగా దృష్టి సారిస్తారు.హత్య,తీవ్రమైన నేరాలు,హింస,మత స్వేచ్ఛను ఉల్లంఘించడం వంటివి పౌరసత్వానికి శాశ్వత నిషేధానికి దారితీస్తాయి.పదేపదే మద్యం సేవించి వాహనం నడపడం,పౌరసత్వం గురించి తప్పుడు సమాచారం ఇవ్వడం,చట్టవిరుద్ధంగా ఓటు వేయడం వంటివి షరతులతో కూడిన అనర్హతకు కారణమవుతాయి.అయితే,కొన్ని కేసుల్లో దరఖాస్తుదారులు తమ ప్రవర్తనను సరిదిద్దుకున్నారని నిరూపించుకుంటే, దానిని పునరావాసానికి సూచనగా అధికారులు పరిగణిస్తారు.ఉదాహరణకు,పిల్లల పోషణకు సంబంధించిన బకాయిలు చెల్లించడం,పన్నుల సమస్యలను పరిష్కరించుకోవడం లేదా సమాజంలో గౌరవనీయమైన వ్యక్తుల నుంచి మంచి ప్రవర్తనకు సంబంధించిన ధృవీకరణ పొందడం వంటివి ఇందులో ఉంటాయి.సాధారణంగా గ్రీన్ కార్డ్ హోల్డర్లు మూడు లేదా ఐదేళ్ల తర్వాత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.దీనికి ఇంగ్లీష్, సివిక్స్ పరీక్షలలో ఉత్తీర్ణతతో పాటు మంచి నైతిక ప్రవర్తనను ప్రదర్శించడం తప్పనిసరి. ట్రంప్ పరిపాలనలో చట్టబద్ధమైన వలసలపై కఠినమైన వైఖరిని అవలంబిస్తున్న నేపథ్యంలో ఈ కొత్త మార్గదర్శకాలు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## పేట్ బషీరాబాద్ సరోగసి కేసు సంచలనం

>> మహిళ అవసరాన్ని తెలుసుకుని అందుకు సహకరిస్తానని చెప్పి అన్నట్టుగానే భర్తకు ఆపరేషన్ చేయించింది. దీనికి సుమారు రూ.15 లక్షల వరకు చెల్లించినట్లు తెలుస్తుంది. తర్వాత బాధిత మహిళకు సరోగసి వేయించి ఆమెను పద్మానగర్లో ఉన్న తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించింది.సరోగసి అక్రమ దందా చేస్తున్న మహిళ ఒక్కో అండ దానానికి రూ.10 వేలు చెల్లిస్తున్నట్లు చెబుతున్నారు. నెలలో మహిళ మూడు అండాలను ఇవ్వాల్సి ఉంటుంది. దీనికి మొత్తంగా రూ.30 వేలు బాధిత మహిళలకు అందిస్తుంది. ఈ క్రమంలోనే ఓ యువతి వద్ద నుంచి అండం సేకరిస్తున్న క్రమంలో విషయం బయటకు వచ్చినట్టు సమాచారం.

## భారత్‌పాక్ కాల్పుల విరమణపై ట్రంప్ వ్యాఖ్యల్ని సమర్థించిన

>> తెలిపారు.దీనిపై మర్కో రూబియో మాట్లాడుతూ,కాల్పుల విరమణ ఒప్పందాలు నిలపడం చాలా కష్టమైన పని అని,అందుకే అమెరికా ఈ రెండు దేశాలమధ్య పరిస్థితులను ప్రతి ఒక్క రోజు పర్యవేక్షిస్తుందని అన్నారు. తమదేశం శాంతిని స్థాపించడానికి కట్టుబడి ఉందని,ఇందులో భాగంగా ఇండియా,పాక్ విషయంలో కూడా తాము చురుకుగా,వ్యవహరించామని రూబియో పేర్కొన్నారు.సుంకాలతో రెండుదేశాల మధ్య పెరిగిన దూరం కాగా రూబియో వ్యాఖ్యలు భారత్ అమెరికా సంబంధాలలో ఇటీవల ఏర్పడిన విభేదాలను సూచిస్తున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్ పట్ల,అమెరికా అదనపు సుంకాలు విధించడం వంటి చర్యల వల్ల ఇరుదేశాల మధ్య కొంత దూరం పెరిగింది. అయినా, రక్షణ, సాంకేతికత వంటి రంగాలలో,వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రష్యా నుంచి చమురును అధికంగా కొనుగోలు చేస్తున్నదని భారత్ పై,ట్రంప్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం మాత్రమే కాక, 50శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. దీనికి భారతదేశం కూడా తీవ్రంగానే,స్పందించింది. ఇతర దేశాలతో ఎలాంటి ఒప్పందాలను కలిగి ఉండాలినో అది తమ దేశ అంతర్గత వ్యవహారమని, ఇందులో ఇతర దేశాల జోక్యాన్ని తాముకోరుకోవడం లేదని ప్రధాని మోదీ చెప్పిన విషయం విధితమే.


## రానున్న 24 గంటల్లో తెలంగాణకు భారీవర్షాలు.

>> ఈ జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు.ఇతర జిల్లాల వర్షాలు తెలంగాణలోని ఆదిలాబాద్,హన్మకొండ,కామారెడ్డి,ఖమ్మం,కొమురంభీమ్,మంచిర్యాల,మెదక్, నిర్మల్,సూర్యాపేట,వరంగల్ జిల్లాల్లో కూడా అక్కడక్కడే భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.వర్షాలు సాధారణ గ్రామీణ ప్రాంతాల్లోనే కాక,పట్టణ ప్రాంతాలలో కూడా ప్రతికూల ప్రభావం చూపవచ్చు.ఈ వర్షాల కారణంగా,చిన్న,మధ్యస్థాయి నదులు, కన్వేయెన్స్ ఛానల్స్ లోకి గల వరదల ప్రభావం,ఇళ్ళు,వాహనాలకు హానీ కలిగే అవకాశముంది.ప్రజలకు సూచనలు వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలకు కొన్ని సూచనలను జారీ చేశారు:పెద్ద వరదపరిస్థితులలో బయటకు రాకుండా ఉండాలి.ప్రజా మార్గాలు, నది కట్టలు, బ్రిడ్జిలు ప్రాంతీయ అధికారుల సూచనల మేరకు మాత్రమే ఉపయోగించాలి.విద్యుత్ పొరపాట్లు,వాహన ప్రమాదాలు వంటి ప్రమాదాల నుండి దూరంగా ఉండాలి.అత్యవసర సౌకర్యాల కోసం స్థానిక అథారిటీలను సంప్రదించాలి.

## బాబోయ్ కుక్కల దాడిలో..9 మందికి గాయాలు

>> సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ,గవాయ్,తీర్పును పునఃపరిశీలిస్తామని చెప్పారు.కాగా,ఇటీవల వీధి కుక్కల బారిన పడి,9 మందిగాయపడ్డారు.దీనికి సంబందించిన వివరాలు,ఇలా ఉన్నాయి.వీధి కుక్కల దాడితో.9 మందికి గాయాలు వికారాబాద్ జిల్లా పరిగిలోని ఖాన్ కాలనీ మార్కెట్ యార్డులో 9 మందిపై దాడి చేసిన వీధి కుక్కలు దాడి చేసాయి.పాదాలను,పిక్కలను కుక్కలు పట్టి పీకాయి.బాధితులంతా హుటాహుటిన హాస్పిటల్ కి వెళ్లారు.అయితే, హాస్పిటల్ లో కుక్కకాటుకి మందు అందుబాటులో లేకపోవడంతో,బాధితులు,తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హాస్పిటల్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బందిని,బాధితరోగులపై నిరక్ష్యన్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఏదేమైనా వీధులలో,కుక్కలసంఖ్య పెరగకుండా,అధికారుల చర్యలు,తీసుకోవాలి.జంతు ప్రాణాలు ముఖ్యం కానీ,వాటికంటే,మనుషుల ప్రాణాలు మరింత ముఖ్యమని గ్రహించి,అధికారులు ఆ దిశగా,చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పాపను కారులో వదిలేసి దర్శనానికి వెళ్లిన తల్లితండ్రులు..ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్



**బెంగళూరు,ఆగస్టు18:** కర్నాటకలోని బీజాపూర్ జిల్లాకు చెందిన రాజు అనే వ్యక్తి తన భార్య,పాప, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం మహానంది క్షేత్రానికి దేవుడి దర్శనానికి వచ్చాడు. కుటుంబం అంతా నంది సర్కిల్ దగ్గర తమ కారును పార్క్ చేసి, ఆపై దర్శనానికి వెళ్లింది.ఈ క్రమంలో ఒక పసిపాప కారులోనే ఉండిపోయి ప్రాణాపాయం ఎదుర్కొన్న ఘటన స్థానికులను కలవరపరిచింది.వారు తమ కారును నంది సర్కిల్ దగ్గర పార్క్ చేశారు. పాప నిద్రపోతుండటంతో భర్త చూసుకుంటాడని భార్య అనుకుంది.భార్య చూసుకుంటుందని భర్త భావించారు. భర్త మూత్రవిసర్జనకు వెళ్లి పాపను భార్య తీసుకెళ్లిందని భావించాడు.. వేర్వేరుగా దర్శనానికి వెళ్లారు. పాప కారులోనే ఉండిపోయింది.గమనించిన స్థానికులు వెంటనే స్పందించారు.కారు అద్దాలన్నీ మూసి ఉన్నాయి.. తలుపులు కూడా లాక్ చేసి ఉన్నాయి. దీంతో చిన్నారికి ఊపిరాడటం లేదు. .చెమటలు పట్టి నిద్రలేచి ఏడుస్తోంది. కారులో చిన్నారిని గమనించిన స్థానికులు వెంటనే స్పందించారు. దేవస్థానం సమాచార కేంద్రంలోని రికార్డ్ అసిస్టెంట్ ఈశ్వర్, పొరుగుసేవల ఉద్యోగి నాగార్జునరెడ్డికి ఈ విషయం చెప్పారు. వారు వెంటనే కానిస్టేబుల్ చంద్రశేఖర్‌కు సమాచారం ఇచ్చారు. చంద్రశేఖర్ వెంటనే స్పందించి రాయితో కారు అద్దాలు పగలగొట్టారు. ఆ చిన్నారిని బయటకు తీశారు.. ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న పాపకు సమాచార కేంద్రంలో సపర్యలు చేయడంతో ప్రాణాపాయం నుంచి కాపాడారు. చిన్నారి కొద్దిసేపటికి కోలుకుంది.పాప గురించి ప్రకటన చేశారు.ఆ తర్వాత ఆలయంలో మైకుల ద్వారా పాప గురించి ప్రకటన చేశారు. అనంతరం 15 నిమిషాల తర్వాత తల్లిదండ్రులు వచ్చి పాపను తీసుకువెళ్లారు.. వారిని పోలీసులు మందలించారు. చిన్నారిని కాపాడిన కానిస్టేబుల్ చంద్రశేఖర్‌కు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. కానిస్టేబుల్ చూపిన చొరవను హోంమంత్రి వంగలపూడి అనిత అభినందించారు. స్థానికులు పాపను గమనించబట్టి సరిపోయింది.. లేకపోతే పరిస్థితి ఏంటి. పాపం పాపను కారులోనే మర్చిపోయి తల్లిదండ్రులు దర్శనానికి వెళ్లడం విచిత్రంగా ఉందని స్థానికులు చర్చించుకున్నారు.చిన్నారిసురక్షితంగా ఉండటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన



**హైదరాబాద్,ఆగస్టు18:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.ఈ రోజు సర్వాయి పాపన్న 375వ జయంతిని పురస్కరించుకుని సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్తూపం పక్కన విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్,పలువురు మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,కార్పొరేషన్ ఛైర్మన్లు,బీసీ సంఘాల నాయకులు హాజరయ్యారు. సర్వాయి పాపన్న చరిత్ర సర్వాయి పాపన్న తెలంగాణప్రజలఆత్మాభిమానం, పోరాట పటిమకు ప్రతీక. ఆయన కులవృత్తిలో వందనంగా ఉన్నప్పటికీ,తన ధైర్య సాహసాలతో అప్పటి నిజాం ప్రభువులకు వ్యతిరేకంగా పోరాడారు. పేద ప్రజల హక్కుల కోసం,తెలంగాణ సంస్కృతిని కాపాడటం కోసం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయం.అనేక కోటలను జయించి,నిజాం సైన్యాలను ధైర్యంగా ఎదుర్కొని తెలంగాణ ప్రజల ఆదరణపొందారు.సర్కార్ వైపు నుంచి గుర్తింపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్న వంటి గొప్ప యోధులకు తగిన గౌరవం ఇస్తూ, వారి ఆశయాలను సజీవంగా ఉంచే ప్రయత్నం చేస్తోంది. హైదరాబాద్ నడిబొడ్డున ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆయన చరిత్రను తెలియజేసే గొప్ప అవకాశం లభిస్తుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సర్వాయి పాపన్నకు నివాళులర్పించారు.ఈ విగ్రహ ఏర్పాటు తెలంగాణ ప్రజలకు గర్వకారణం.పాపన్నకు సంబంధించిన సమాచారంలో ఎక్కువ భాగం పాక్షిక చారిత్రక రకానికి చెందినది. అతని దోపిడీలు, మరియు అతని ప్రాంతం మరియు యుగానికి చెందిన ఇతర జానపద వీరుల విజయాలు ప్రధానంగా తరతరాలుగా గడిచిన జానపద గేయాలలో నమోదు చేయబడ్డాయి మరియు ఇప్పటికీ స్థానికంగా పాడబడుతున్నాయి. జానపద మరియు భాషాశా ఈ పరస్పర గౌరవం గోల్కొండను అత్యంత సంపన్న ప్రాంతంగా మార్చడానికి దోహదపడిందని హైదరాబాద్ నిర్మాణం ద్వారా తెలుస్తోంది. అయితే, 1630ల నాటికి ఇబ్బందులు ఎదురుకానున్నాయని స్పష్టంగా కనిపించింది. ఢిల్లీలో మొఘల్ చక్రవర్తిగా ఉన్న షాజహాన్, కుతుబ్ షాహి సుల్తాన్ నుండి కప్పం వసూలు చేయడం ప్రారంభించాడు మరియు తరువాత తన కుమారుడు ఔరంగజేబును గోల్కొండలో తనకు ప్రాతినిధ్యం వహించడానికి పంపాడు. ఔరంగజేబు చివరికి హైదరాబాద్‌ను జయించడంలో విజయం సాధించి, 1687లో ఈ ప్రాంతంపై పూర్తి నియంత్రణ సాధించాడు, ఇది మొఘల్ సామ్రాజ్యంలో విలీనం చేయబడిన చివరి స్వతంత్ర సుల్తానేట్‌గా నిలిచింది. ఈ సంఘటన తర్వాత అనేక మార్పులు వచ్చాయి మరియు అవి సాధారణంగా గోల్కొండలో ఒకప్పుడు ప్రముఖంగా ఉన్న ప్రజల ప్రభావాన్ని తగ్గించాయి.పాపన్నకు కల్లుగీత వ్యాపారిగా కొనసాగాలనే కోరిక లేదు మరియు తన కులం యొక్క సాంప్రదాయ వృత్తిలో పనిచేయడానికి నిరాకరించడం అతని ప్రారంభ ధిక్కార చర్యలలో ఒకటి.

## నైజీరియాలో పడవ బోల్తా.. 40 మంది గల్లంతు?

**సోకోటో,ఆగస్టు18:** నైజీరియాలోని వాయువ్య సోకోటో రాష్ట్రంలోని స్థానిక గోరోన్యో మార్కెట్కు వెళ్తున్న ఓ పడవ ప్రమాదాని కి గురైంది. ఈ ప్రమాదంలో 40 మంది గల్లంతు అయ్యారు. ప్రమాదసమయంలో పడవలో 50మంది ఉన్నట్లుగా అధికారులు భావిస్తున్నారు. కాగా 10మందిని ప్రాణాలతో రక్షి ంచినట్లు జాతీయ అత్యవసర నిర్వహణ సంస్థ తెలిపింది.అధికారులు గల్లంతు అయినవారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రాణాలతో బయటపడ్డవారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా ఇటీవల తరచుగా నైజీరియా లో పడవ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దేశంలో కరువు, అంతర్గత పోరాటాల కారణంగా చాలామంది అక్రమంగా పొరుగుదేశాలకు వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో ప్రమాదకరమైన చిన్న పడవలలో ప్రయాణిస్తూ, మత్యువాత పడుతున్నారు. పడవ యజమానులు సైతం డబ్బు ఆశతో సామర్థ్యానికి మించిన ప్రయాణికులను తీసుకెళ్తూ, వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వం కూడా తక్షణమే స్పందించి, ఇలాంటి



ప్రమాదలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## యార్క్.. సూట్ కేసులో పుతిన్ మలమూత్రాలు.. అంతర్జాతీయ మీడియాలో న్యూస్ హల్ చెల్



**మాస్కో, ఆగస్టు18:**రష్యా ఉక్రెయిన్‌లమధ్య యుద్ధం మొదలైనప్పటి నుంచి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ లకు సంబంధించినవి రోజుకో వార్త అయినా ఉంటుంది. ప్రపంచ దేశాలు,దీనిపై ఏదో ఒక వార్తను కవర్ చేస్తూనే ఉంటుంది.తాజాగా పుతిన్ పై ఓ ఆసక్తికరమై వార్త అంతర్జాతీయ మీడియాలో హల్ చెల్ చేస్తున్నది.ఇటీవల పుతిన్ అమెరికాలోని అలాస్కాలో ట్రంప్ తో పర్యటించిన విషయం తెలిసిందే.విదేశీ పర్యటనలకు పుతిన్ వెళ్లినప్పుడు ఆయన మలమూత్రాలను ఓ ప్రత్యేక సూట్కేసులో భద్రపరిచి వెనక్కి తీసుకెళ్తారని న్యూస్ హాట్ టాపిక్ గా మారింది.శత్రు దేశాలకు పుతిన్ ఆరోగ్య రహస్యాలు దొరకుండా జాగ్రత్తలు కాగా పుతిన్ ఆరోగ్య రహస్యాలు శత్రు దేశాలకు చిక్కకుండా ఉండేందుకే ఈ వినూత్న భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారని ది ఎక్స్‌ప్రెస్ యూఎస్ ఒక వార్తను ప్రచురించింది.అలాస్కాలో కూడా ఇదే జరిగింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో అలాస్కాలో జరిగిన సదస్సు సందర్భంగా పుతిన్ భద్రతా సిబ్బంది ఒక ప్రత్యేక బ్రీఫ్ కేసును తీసుకెళ్లినట్లు ఈకథనం పేర్కొంది.ఫ్రాన్సుకు చెందిన ఇన్వెస్టిగేటివ్,జర్నలిస్టులు రెగిస్ జెంట్, మిఖాయిల్ రూబిన్ లను ఉటంకిస్తూ, పుతిన్ విదేశాలకు వెళ్లినప్పుడు ఆయన మలమూత్రాలను రష్యా ఫెడరల్ ప్రొటెక్షన్ సర్వీస్ (ఎఫ్పీఎస్) సిబ్బంది సేకరిస్తారని తెలిపింది.సేకరించిన విసర్జితాలను ప్రత్యేక సంచులలో భద్రపరిచి, సూట్ కేసులో ఉంచి రష్యాకు తిరిగి తీసుకువస్తారని వివరించింది.చాలా ఏళ్లుగా ఈ పద్ధతి కొనసాగుతున్నది అయితే ఈ పద్ధతి చాలా సంవత్సరాలుగా కనసాగుతున్నదని, 2017 మేలో పుతిన్ ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లినప్పుడు కూడా ఇలాగే జరిగిందని నివేదికలు చెబుతున్నాయి. విదేశీ గూఢచార సంస్థలు పుతిన్,విసర్జితాలను సేకరించి, దానిని విశ్లేషించడం ద్వారా ఆయన ఆరోగ్య పరిస్థితిపై కీలక సమాచారం తెలుసుకునే ప్రమాదం ఉందని రష్యా భావిస్తోందని, అందుకే ఈ జాగ్రత్తలుతీసుకుంటున్నారని,సమాచారం.జర్నలిస్టు ఫరీదా రుస్తమోవా కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు.పుతిన్ వియన్నా పర్యటనలో ఉన్నప్పుడు ఒక పోర్టబుల్ టాయిలెట్ను ఉపయోగించారని, ఆయన 1999లో అధికారం,చేపట్టినప్పటి నుంచే ఈ విధానాన్ని అనుసరిస్తున్నారని ఒక సోర్స్ ద్వారా తెలిసిందని ఆమెచెప్పినట్లు దిఎక్స్‌ప్రెస్ యూఎస్ పేర్కొంది. పుతిన్ ఆరోగ్యంపై పలు ఊహాగానాలు కాగా గతకొన్ని రోజులుగా పుతిన్ ఆరోగ్యంపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గతేడాది కజికిస్థాన్లో జరిగిన ఓ సమావేశంలో ఆయన తన కాళ్లను అదుపులేకుండా కదిలించడం, 2023లో బెలారస్‌అధ్యక్షుడు లుకాషెంకోతో భేటీలో అసౌకర్యంగా కనిపించడం వంటి సంఘటనలు ఆయనకు పార్కిన్సన్స్ వంటి నరాల సంబంధిత వ్యాధి ఉందనే అనుమానాలకు తావిచ్చాయి. దీంతో తన ఆరోగ్య రహస్యాలు బయటకు పొక్కకుండా ఉండేందుకే పుతిన్ ఇంతటి కఠినమైన, వింతైన భద్రతా చర్యలు తీసుకుంటున్నారని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రష్యాఉక్రెయిన్ దేశాల మధ్య సుదీర్ఘకాలంగాజరుగుతున్న యుద్ధం కారణంగా పుతిన్ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. పుతిన్ ఏది చేసినా అది వార్తగా ట్రెండింగ్ అవుతున్నది.

## భారీగా వరద కారణంగా ఎస్.ఆర్.ఎస్.పి గేట్లు ఓపెన్



**పోచంపాడు,ఆగస్టు18:**ఎగువ నుంచి వస్తున్న భారీ వరదల కారణంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నిండిపోయింది.ప్రాజెక్ట్ సామర్థ్యం దాదాపు 90 కి చేరుకోవడంతో,అధికారులు ఈరోజు తొమ్మిది గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 1.51 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా,ఔట్‌ఫ్లో 25 వేల క్యూసెక్కులుగా ఉంది.ఈ వరదతో ప్రాజెక్టులో మొత్తం నీటి నిల్వ 73.37 టీఎంసీలకు చేరింది.వరదల కారణంగా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక ప్రాజెక్ట్ గేట్లను ఎత్తివేయడంతో గోదావరి నది పరీవాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.దిగువ ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని,ఎవరూ కూడా నది దగ్గరకు వెళ్లవద్దని అధికారులు సూచించారు.ఈ వరద పరిస్థితులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని తెలిపారు.రైతన్నల హర్షం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.పూర్తి స్థాయిలో ప్రాజెక్ట్ నిండటం వల్ల ఖరీఫ్,రబీ సీజన్‌లలో పంటలకు నీటికొరత లేకుండా ఉంటుందని వారు చెబుతున్నారు. దీనివల్ల తమవ్యవసాయ పనులు సజావుగా సాగుతాయని,మంచి దిగుబడి వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## కుమార్తె అప్పగింతల వేళ వేదనతో ఆగిన తల్లి గుండె

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆనంద వాతావరణం నిండిన పెళ్లి ఇంట్లో ఒక్కసారిగా విషాదం నెలకొంది. కూతురి పెళ్లి ఘనంగా జరిపిన తల్లి,అప్పగింతల కార్యక్రమంలో హఠాత్తుగా కుప్పకూలి ప్రాణాలు విడవడం కుటుంబ సభ్యులను,బంధువులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.కూతురి వివాహం తర్వాత తల్లి మృతి కామేపురం మండలం అబ్బాసుపురం తండాకు చెందిన బానోతు మోహన్‌లాల్, కల్యాణి దంపతుల పెద్ద కుమార్తె సింధు వివాహం ఆదివారం జరిగింది.టేకులపల్లి మండలం కొత్తతండాకు చెందిన వరుడితో సింధు పెళ్లి ఘనంగా పూర్తయింది.వివాహ వేడుకల్లో ఆనందోత్సాహం నిండిన ఇంట్లో అప్పగింతల కార్యక్రమంలోనే విషాదం చోటు చేసుకుంది.అప్పగింతల వేడుకలో కన్నీరు కూతురిని అత్తారింటికి పంపించే సమయంలో తల్లికల్యాణి తీవ్రభావోద్వేగానికి గురయ్యింది.కుమార్తె తో విడిపోవాల్సి రావడం తట్టుకోలేకపోయింది.ఈ క్రమంలో హఠాత్తుగా కుప్పకూలిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. ఒక్క క్షణంలో ఆనందం కన్నీటిగా మారింది.నవవధువు విలపించిన తీరు తల్లి మృతితో పెళ్లి ఇంట్లో ఆనందం నిండిన వాతావరణం ఒక్కసారిగా విషాదంగా మారింది.కొత్త వధువుతల్లి మృతితో విలపించిన తీరు బంధువులను,స్నేహితులను,స్థానికులను కళ్లపట్టింది.ఈఘటనతో అబ్బాసు పురంతండా,కొత్తతండా లో విషాదం అలుముకుంది.ఆనందంతో జరిపిన పెళ్లి వేడుక ఒక్కసారిగా శోకసంద్రంగా మారడం గ్రామస్తులను కుదిపేసింది.బంధువులు,స్థానికులు కుటుంబానికి పరామర్శలు తెలుపుతున్నారు.



## ధోనీ ఎప్పటికీ టీమిండియా హెడ్ కోచ్ కాలేడు..కారణం ఇదే అంటున్న ఆకాశ్ చోప్రా!

**న్యూఢిల్లీ, ఆగస్టు16:**టీమిండియా క్రికెట్‌లో తాజాగా చర్చనీయాంశంగా మారిన విషయం హెడ్ కోచ్ నియామకం. రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం ముగుస్తుండటంతో, తదుపరి కోచ్ ఎవరు అనే ఆసక్తి అభిమానుల్లో,క్రికెట్ వర్గాల్లో ఎక్కువైంది.ఈ క్రమంలో మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ పేరు కూడా చర్చలోకి వచ్చింది. ధోనీ కోచ్‌గా వస్తే జట్టుకు కొత్త ఊపుని ఇస్తారని కొందరు అభిమానులు భావిస్తున్నారు.అయితే ఈ విషయంపై మాజీ క్రికెటర్,ప్రముఖ విశ్లేషకుడు ఆకాశ్ చోప్రా స్పష్టమైన అభిప్రాయం వెల్లడించారు.ఆకాశ్ చోప్రా అభిప్రాయ ప్రకారం,ధోనీ ఎప్పటికీ భారత జట్టు హెడ్ కోచ్ అవ్వరు. దీనికి కారణం ఆయన ప్రస్తుత జీవనశైలి, ప్రాధాన్యతలు అందుకు సరిపోవని ఆయన స్పష్టం చేశారు. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ చోప్రా,కోచింగ్ అనేది చాలా కష్టమైన ఉద్యోగం. ఆటగాడిగా ఉన్నప్పటి కన్నా కొన్నిసార్లు కోచ్‌గా మరింత బిజీగా ఉండాలి.ఆటగాడు మ్యాచ్‌లు ఆడుతాడు, మిగతా సమయం విశ్రాంతి తీసుకుంటాడు. కానీ కోచ్ ప్రతి మ్యాచ్‌లో,ప్రతి ప్రాక్టీస్ సెషన్‌లో,ప్రతి టూర్‌లో పూర్తిగా జట్టుతోనే ఉండాలి” అని అన్నారు.కోచింగ్ అనేది చాలా కష్టమైన ఉద్యోగం ధోనీ ఇప్పటికే జీవితంలో ఎక్కువ కాలం సూట్‌కేసులతో ప్రయాణిస్తూ గడిపాడు. ఇప్పుడు ఆయనకు ఒక కుటుంబం ఉంది.మళ్లీ అలాంటి జీవితాన్ని గడపాలని ధోనీ కోరుకోడు” అని చోప్రా అభిప్రాయపడ్డారు.చాలా మంది మాజీ ఆటగాళ్లు కేవలం రెండు నెలల పాటు జరిగే ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కోచింగ్ ఇవ్వడానికి ఇష్టపడతారని, కానీ భారత జట్టుకు కోచ్‌గా ఉండటం పూర్తి భిన్నమైన వ్యవహారమని ఆయన గుర్తుచేశారు.టీమిండియా హెడ్ కోచ్‌గా ఉంటే ఏడాదికి దాదాపు 10 నెలలు జట్టుతోనే గడపాలి. అంత సమయం కేటాయించడం చాలా కష్టం.ఒకవేళ ధోనీ అంత సమయం కేటాయించగలిగితే నేను ఆశ్చర్యపోతాను” అని ఆకాశ్ చోప్రా అన్నారు. ఈ కారణాల వల్లే ధోనీ హెడ్ కోచ్ రేసులో ఉండే అవకాశం లేదని ఆయన తన విశ్లేషణలో పేర్కొన్నారు.







## లాభాలలో దూసుకెళ్తున్న స్టాక్ మార్కెట్

**న్యూఢిల్లీ, ఆగస్టు18:** స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాలతో ముగిశాయి. నిఫ్టీ 25,000పాయింట్ల మార్క్ దక్కించుకోగా, సెన్సెక్స్ 1,100 పాయింట్లకు పైగా ఎగిసింది. ప్రభుత్వ సంస్కరణలు, ముఖ్యంగా జీఎస్టీ మార్పుల అంచనాలు, ఇన్వెస్టర్లలో ఉత్సాహం పెంచాయి. ఈ ర్యాలీకి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటగా, జీఎస్టీ సంస్కరణలు త్వరలో వస్తాయని ప్రధాని మోదీ ప్రకటించారు. రెండవది, ఎస్ అండ్ పి గ్లోబల్ రేటింగ్స్ భారత రేటింగ్‌ను అప్‌గ్రేడ్ చేసింది. ఈ పరిణామాల వల్ల దేశీయ మార్కెట్లో సానుకూల దృక్పథం ఏర్పడింది. జీఎస్టీ మార్పులు ముఖ్యంగా ఆటోమొబైల్ రంగంపై ప్రభావం చూపుతాయని అంచనా. చిన్న కార్లు, ద్విచక్ర వాహనాలపై ప్రస్తుతం 28 ఉన్న జీఎస్టీ రేటు 18 కి తగ్గవచ్చు. ఈ వార్తలతో ఆటోమొబైల్ షేర్లు అమాంతం పెరిగాయి. హీరో మోటోకార్ప్ షేరు 8 పెరిగింది. మారుతి సుజుకి, టీవీఎస్ మోటార్ వరుసగా 6 మరియు 5 లాభపడ్డాయి. నిఫ్టీ ఆటో ఇండెక్స్ 4 పైగా పెరిగింది. బ్యాంకింగ్ షేర్లు పెరిగాయి ఇతర రంగాలు కూడా ఈర్యాలీలోపాల్గొన్నాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, బ్యాంకింగ్ షేర్లు పెరిగాయి. ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండెక్స్ 1.67 లాభపడింది. అయితే, ఐటీ మరియు ఫార్మా రంగాల షేర్లు ఒత్తిడికి లోనయ్యాయి. మొత్తంగా, జీఎస్టీ సంస్కరణలు మరియు రేటింగ్ అప్‌గ్రేడ్ మార్కెట్‌ను పరుగులు పెట్టించాయి. బదులుగా 5 మరియు 18 స్లాబ్‌లు మాత్రమే ఉంటాయి. ప్రభుత్వ ప్రతిపాదన ప్రకారం, జీఎస్టీలో 12 మరియు 28 స్లాబులు రద్దు చేస్తారు. బదులుగా 5 మరియు 18 స్లాబులు మాత్రమే ఉంటాయి. దీనివల్ల ఆటోమొబైల్ మరియు గృహోపకరణాల ధరలు తగ్గుతాయి. ఖర్చుల తగ్గింపుతో డిమాండ్ పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

## భారత్‌లో యాపిల్ మరో ముందడుగు



**న్యూఢిల్లీ, ఆగస్టు18:** ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్ దిగ్గజం ఫాక్స్ కాన్ భారత్‌లో మరో పెద్ద అడుగు వేసింది. తాజాగా బెంగళూరులోని ప్లాంట్‌లో ఐఫోన్ 17తయారీ ప్రారంభించినట్లు సమాచారం. ఇప్పటికే చెన్నైలో ఐఫోన్ తయారీకొన సాగుతోంది. ఇప్పుడు బెంగళూరులోనూ ఈ ప్రక్రియ మొదలైంది. యాపిల్ కంపెనీ భారత్ ను కీలక తయారీ కేంద్రంగా మార్చాలని చూస్తోంది. చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్‌లో భారీగా పెట్టుబడులు పెడుతోంది. ఐఫోన్ ఉత్పత్తి విషయంలో ఇది కీలకమలుపుగా భావిస్తున్నారు. ఈ బెంగళూరు ప్లాంట్ ఏర్పాటుకు ఫాక్స్ కాన్ దాదాపు 25,000 కోట్లు వెచ్చించింది. ఇది కంపెనీ నుంచి భారత్‌పై ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఈ పెట్టుబడితో వేలాది ఉద్యోగఅవకాశాలు సృష్టించబడ్డాయి. టిమ్ కుక్ ప్రకటన కీలకం యాపిల్ సీఈఓ టిమ్ కుక్ ఇటీవల చెప్పారు:2025 జూన్‌లో అమెరికాలో అమ్ముడైన ఐఫోన్లలో ఎక్కువవి భారత్‌లో తయారు అయ్యాయి."ఎగుమతుల్లో భారీ వృద్ధి2024-25లో భారత్ నుంచి 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లు ఎగుమతి అయ్యాయి. ఈ గణాంకం భారత్‌కుపెరుగుతున్న గ్లోబల్ గుర్తింపు చూపిస్తుంది. ఫాక్స్ కాన్‌దూకుడు భారత్ ఐటిరంగానికి మేలుకొల్పింది. ఉద్యోగాలు, టెక్నాలజీ, విదేశీ పెట్టుబడులుపెరుగుతున్నాయి. దీనివల్ల భారత్ తయారీ కేంద్రంగా మారుతున్నది.

## మరోసారి భారత్ ను తీవ్రంగా హెచ్చరించిన అమెరికా

**వాషింగ్టన్, ఆగస్టు16:** రష్యానుంచి ముడిచమురు కొనుగోలు చేస్తున్నందుకు అమెరికా భారత్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ చర్యలతో ఉక్రెయిన్ యుద్ధానికి పరోక్షంగా నిధులు సమకూరుతున్నాయని అమెరికా ఆరోపించింది. భారత్, రష్యా, చైనాలతో సన్నిహితంగాఉంటోంది వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మాట్లాడుతూ, భారత్, రష్యా, చైనాలతోసన్నిహితంగా ఉంటోంది. వ్యూహాత్మక భాగస్వామిగా అమెరికాతో కొనసాగాలంటే, తన వైఖరిని మార్చుకోవాలిఅని హెచ్చరించారు. ఈ ఆరోపణలను భారత విదేశాంగ శాఖ ఖండించింది దేశ ప్రయోజనాలకే తగిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేసింది. అమెరికా, ఐరోపాదేశాలు కూడా రష్యాతో వ్యాపారం చేస్తున్నాయని గుర్తుచేసింది. ఫైనాన్షియల్ టైమ్స్ పత్రికలో పీటర్‌న వారో ఈవ్యాఖ్యలుచేశారు. భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం సరికాదని భారత విదేశాంగ శాఖ కౌంటర్ ఇచ్చింది. ఇక, భారత్‌అమెరికా వాణిజ్య చర్చలు రద్దయిన సమయంలో ఈ వివాదం మరింత హాట్ టాపిక్‌గా మారింది. ట్రంప్ విధించిన అదనపు టారిఫ్‌లు 27వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో భారత వస్తువులపై సుంకాలు 50 శాతానికి పెరగనున్నాయి.

# ఎట్టిపరిస్థితుల్లోనూ స్టాలిన్‌ను మళ్లీ సీఎం కానివ్వను



**చెన్నై, ఆగస్టు18:** తమిళనాడు రాజకీయాలు మళ్లీ ఉత్కంఠభరితంగా మారుతున్నాయి. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రతి పార్టీ తమ బలాన్ని చాటుకోవడానికి నూతన వ్యూహాలతో ముందుకు వెళ్తోంది. ఈ క్రమంలోనే ఏఐఏడీఎంకే మాజీ నేత, జయలలిత సన్నిహితురాలు వీకే శశికళ మళ్లీ రాజకీయ వేదికపైకి వచ్చి సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వంపై ఆమె తీవ్రమైన విమర్శలు గుప్పించారు. శశికళ మాట్లాడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే పార్టీని గెలిపించనివ్వను. స్టాలిన్ మరోసారి అధికారంలోకి రావడం అసాధ్యం. తమిళ ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు చూస్తే రాత్రిళ్లు నాకే నిద్ర పట్టడం లేదు. జయలలిత గారి హయాంలో మేము అందించిన పాలనను ప్రజలు మరచిపోలేదు. ఆ పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండూ కలిసివచ్చాయి. కానీ నేటి పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు" అని వ్యాఖ్యానించారు శశికళ .ప్రస్తుత పాలనపై శశికళ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పాలనపై శశికళ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అమ్మ జయలలిత హయాంలో తమిళనాడు ఎంతో అభివృద్ధి సాధించిందని, కానీ నేటి పరిస్థితులు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయని ఆవేదన చెందారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే నాకు రాత్రిళ్లు నిద్ర కూడా సరిగా పట్టడం లేదు. మేం ప్రజలకు మంచి పాలన అందించాం. అందుకే ఇప్పటి పరిస్థితులు చూస్తే ఆబాధ ఎలా ఉంటుందో మాకే తెలుసు. స్టాలిన్, మిమ్మల్ని మరోసారి అధికారంలోకి రానివ్వను" అని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, గత ఏఐఏడీఎంకే ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయాన్ని కూడా శశికళ తప్పుపట్టారు. పారిశుద్ధ్య కార్మికుల వ్యవస్థను ప్రైవేటీకరించడం సరైన చర్య కాదని ఆమె విమర్శించారు. జయలలిత జీవించి ఉంటే అలాంటి నిర్ణయానికి ఎప్పటికీ అంగీకరించేవారు కాదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు అన్నీ ఆలోచించి ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# దుమారం రేపుతున్న సిద్ధరామయ్యపై హత్యా ఆరోపణలు

**బెంగళూరు, ఆగస్టు18:** కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిత్యంఏదో ఒకసంచలన వార్తలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా కర్ణాటక సీఎం సిద్దరామయ్య 24 హత్యలు చేశారని రాష్ట్ర హోంమంత్రి డా.జి.పరమేశ్వర్ మహేష్ శెట్టి తిమరోడి చేసిన ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో ఈ వార్తను తుపానును రేపుతున్నది. ఆయన వ్యాఖ్యలను ప్రభుత్వం కూడా తీవ్రంగా పరిగణించింది. మహేష్ శెట్టిపై కేసునమోదు చేసి, అరెస్టుచేసేందుకు ఉన్నట్లు తెలుస్తోంది. పరువునష్టం ఆరోపణలపై బీఎన్ఎస్ చట్టం కింద ఆయన పై చర్యలుతీసుకో నున్నట్లు సమాచారం. మహేష్ శెట్టిపై చట్టపరమైన చర్యలు డీకే శివకుమార్ ఈ వ్యవహారంపై కర్ణాటక డిప్యూటీ సీఎండీకే శివకుమార్ స్పందించారు. మహేష్ శెట్టిపై చట్టపర్యమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. గత కొంతకాలంగా



మహేష్ ఇలాంటి వివాదాస్పద ప్రకటనలు చేస్తున్నారని, గతంలో కాంగ్రెస్ కీలక నేతలపై కూడా ఇలాంటి ఆరోపణలే చేశారని డీకే శివకుమార్ మండిపడ్డారు. ఉన్నతమైన పదవుల్లో ఉంటూ ఇలాంటి నిరాధార ఆరోపణలు చేసేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల నిడికే శివ కుమార్ అన్నారు.

# జగన్ దమ్ముంటే అమరావతిలో పర్యటించు: దేవినేని ఉమా

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సవాల్ విసిరారు. దమ్ముంటే అమరావతిలో పర్యటించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా చూసి ప్రజలకు నిజం చెప్పండి"అని ఆయన వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలో వ్యాఖ్యలు సోమవారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవినేని ఉమ మాట్లాడుతూ, అక్రమాలు చేసి జైలుయాత్రలు చేయడం మానేసి, ఒకసారి రాజధాని ప్రాంతానికి రండి" అని జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. అమరావతి మునగలేదు" - దేవినేని ఉమ అమరావతి లోని సీడ్ యాక్సెస్ రోడ్డు, సచివాలయం, వీఎస్ఆర్ఎం, విట్ యూనివర్సిటీ వంటి ప్రాంతాలను స్వయంగా వచ్చి చూడాలని జగన్ ను సవాల్ చేశారు. అమరావతి ఎక్కడా మునిగిపోలేదని నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని ఆయన స్పష్టం చేశారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకంపై ఆరోపణలు మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకానికి ప్రజల నుంచి వస్తున్న విశేషమైన ఆదరణ చూసి, ఓర్చుకోలేక జగన్ అమరావతి అభివృద్ధిపై విషప్రచారం చేస్తున్నారని దేవినేని ఉమ తీవ్రస్థాయిలో విమర్శించారు. జగన్ మానసిక స్థితి ప్రశ్నార్థకమని వ్యాఖ్య జగన్ మానసిక పరిస్థితి ఏంటో ప్రజలకు బాగా అర్థమవుతోంది. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధిని సహించలేకే వైసీపీ నేతలు ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారు" అని దేవినేని మండిపడ్డారు

# అద్దెకు దిగుతామంటూ లూటీ చేస్తున్న సైబర్ నేరగాళ్లు

**హైదరాబాద్, ఆగస్టు16:** సైబర్ నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎప్పుడు ఎలా జరుగుతుందో తెలియకుండా వుండడంతో ఏ పాపం తెలియని అమాయకులు కేసుల్లో ఇరుక్కుని ఇక్కట్లు పడుతుండగా సైబర్ నేరగాళ్లు మాత్రం దర్జాగా అందినంత దోచుకుంటూ జల్సాగా జీవి స్తున్నారు. కొత్త తరహాలో వెలుగు చేసిన సైబర్ నేరాల్లో ముఖ్యమైనది అద్దె ఇంట్లో దిగుగూ ఇళ్ల యజమానుల ఆధార్ కార్డులు, బ్యాంకుల ఖాతాల వివరాలు తీసుకుని, వాటిని సైబర్ నేరాలకు సంబంధించిన లావాదేవాలకు వాడడం, ఈ తరహా నేరాల్లో సైబర్ నేరగాళ్లు మొదట అద్దె ఇంట్లోకి ది గుతారు. ఇంటి యజమాని ఆధార్ కార్డును తీసుకుంటారు. ఇంటి యజమాని ఆధార్ కార్డు వుంటేనే తాము ఫలానా వ్యక్తి ఇంట్లో అద్దెకు వుంటున్నామని, తమ కంపెనీ నమ్ముతుందని, ఇంటి అద్దె ఇస్తుందని నమ్మబలుకుతారు. దీని తరువాత ఇంటి యజమాని బ్యాంకు ఖాతాను, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డులు తీసుకుంటారు. వీటి ఆధారంగా లాగిన్ ఐడీ, పాస్వర్డు తీసుకుంటారు. వీటి ఆధారంగా సైబర్ నేరగాళ్లు నేరాలకు శ్రీకాకంచుడతారు. ఇంటి యజమాని బ్యాంకు ఖాతాల ద్వారా సైబర్ నేకాలకు సంబంధించిన లావాదేవీలు నిర్వహిస్తారు. ఈ విషయం ఎప్పుడో కానీ ఇంటి యజమానులకు తెలియదు. తీరా తెలిసే సమయానికి పోలీసులు కేసు నమోదు చేసి వారిని నిందితులుగా చూపుతారు. అవసరం అయితే అరెస్టు చేసి వారిని జైళ్లకు కూడా పంపుతున్నారు. నగరంలోని సనత్నగర్కు చెందిన ఓ ఆటో డ్రైవర్ తన సొంత బావమరిదికి అడగగా ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, డెబిట్ కార్డు ఇచ్చాడు. మూడు నెలల తరువాత సదరు ఆటో డ్రైవర్ బ్యాంకు ఖాతాలో సైబర్ నేరాలకు సంబంధించి లక్ష లాది రూపాయల లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి విచారణకు పిలిచారు. తనకు ఇదంతా ఏమీ తె లియదని, తన బావమరిది అడిగితే ఇచ్చానని చెప్పగా అదంతా బావమరిది తేల్చుకోవాలి. అంటూ ఆటో డ్రైవర్ను అరెస్టు చేసి జైలుకు పంపారు పోలీసులు. ఇటువంటిదే శివార్లలో వెలుగు చూసింది. 20 వేల రూపాయలకు పెద్ద ఇంటిని తీసుకున్న సైబర్ నేరగాళ్లు ఈ క్రమంలో ఇం టి యజమానిని దోస్తీ చేసుకుని అతని బ్యాంకు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని వీటి ద్వారా సైబర్ నేరాలకు దిగారు. ఈ కేసులో ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో 25 లక్షల రూపాయల సైబర్ నేరాల లావాదేవీలు జరిగినట్లు తేలింది. ఈ నేరం వెలుగుచూసే సమయానికి సైబర్ నేర గాళ్లు ఉడాయించగా ఇంటి యజమాని పోలీసు కేసులో ఇరుక్కుని ఊచలు లెక్కపెట్టాల్సి వచ్చింది. ఈ తరహా మోసాలు దేశ వ్యాప్తంగా అనేకచోట్ల వెలుగు చూడడం ఆయా ప్రాంతాలలో సంచలనం రేపింది. బడా సైబర్ నేరగాళ్లు విదేశాల్లో వుంటుండగా వారికి అనుచరులుగా వుంటున్న వారు భారత్లోని ఉత్తర, తూర్పు రాష్ట్రాలలో వుంటున్నారు. వీరికి ఏజెంట్లుగా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారుంటున్నారు. ఈ ఏజెంట్లు కొందరు సబ్ ఏజెంట్లను నియమించుకుని తెలివిగా ఆయా బస్తీలలో వుండే ఆటో డ్రైవర్లు, సామాన్య కూలీల చేత బ్యాంకు ఖాతాలు తెరిపించి, వారికి కొంత క మీషన్ ఇస్తున్నారు. ఇలాంటి కేసుల్లో కూలీలు, ఆటో డ్రైవర్లు పోలీసు కేసుల్లో ఇరుక్కోగా తాజాగా ఇళ్ల యజమానుల వంతు వచ్చింది. ముందుగా ఆయా ప్రాంతాలలో అద్దెకు వుండే ఇళ్లను కనుగొని సైబర్ నేరగాళ్లు అక్కడ దిగుతున్నారు. ఇంటి యజమాని అడిగినంత అద్దె ఇచ్చేందుకు సిద్ధమవ డంతో పాటు ఐదారు నెలల అడ్వాన్స్ కూడా ముందుగానే ఇచ్చేస్తున్నారు.

# రావు బహదూర్ టీజర్ చూసారా!

**టాలీవుడ్, ఆగస్టు18:** తెలుగు సినీ ఇండస్ట్రీలో టాలెంటెడ్ యాక్టర్ల గురించి మాట్లాడితే తప్పక చెప్పాల్సిన పేరు సత్యదేవ్. తన ప్రత్యేకమైన నటనతో, విభిన్న పాత్రల ఎంపికతో ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ హీరో, చాలా కష్టాలు పడుతూ స్టార్‌డమ్ దిశగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. చదువుకునే రోజుల్లోనే సినిమాలపై ఉన్న ప్యాషన్‌తో షార్ట్ ఫిల్మ్‌లను రూపొందించి, ఓ వైపు ఉద్యోగం చేస్తూనే సినీ అవకాశాల కోసం తహతహలాడిన సత్యదేవ్, చివరికి మిస్టర్ పర్‌ఫెక్ట్ సినిమాలో చిన్న క్యారెక్టర్ ఆర్టిస్టుగా తన కెరీర్ మొదలు పెట్టాడు. సినిమా ఇండస్ట్రీలో కేవలం హీరోగా కాకుండా, విలన్‌గా, సపోర్టింగ్ రోల్స్‌లో కూడా తనదైన స్టైల్‌తో మెప్పించాడు. కేరాఫ్ కంచరపాలెం, ఉమామహేశ్వర ఉగ్రరూపస్య వంటి చిత్రాలతో అతని నటన కొత్త స్థాయికి చేరింది. అయితే చాలా సినిమాల్లో తన టాలెంట్‌కి తగినంత గుర్తింపు రాలేదని చెప్పాలి. ఒకవేళ సరైన పాత్ర దొరికితే వెండితెరపై సత్యదేవ్ ఏ స్థాయిలో నటించగలడో, ఇప్పటికే కొన్ని సినిమాలు నిరూపించాయి. నిజమైన పాత్రలతో ఇటీవల కింగ్‌డమ్ సినిమాలో విజయ్ దేవరకొండ అన్న పాత్రలో సత్యదేవ్ అందరి దృష్టిని ఆకర్షించాడు. అలాగే తాజాగా విడుదలైన "అరేబియా కడలి వెబ్ సిరీస్ లో మరోసారి తన ప్రతిభను చూపించాడు. ప్రతి ప్రాజెక్ట్‌లో తనను తాను కొత్తగా ఆవిష్కరించుకునే ప్రయత్నం చేసే సత్యదేవ్, ఇప్పటికీ తన టాలెంట్‌కి తగ్గ బిగ్ బొమ్మ కోసం ఎదురుచూస్తున్నాడని చెప్పాలి. ప్రేక్షకులను తన సహజమైన కథనం, నిజమైన పాత్రలతో ఆకట్టుకున్న దర్శకుడు వెంకటేష్ మహా. ఆయన దర్శకత్వంలోనే సత్యదేవ్ నటించిన ఉమామహేశ్వర ఉగ్రరూపస్య మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఇప్పుడు వీరిద్దరూ మళ్లీ కలిసిరావు బహదూర్ అనే చిత్రాన్ని చేస్తున్నారు. ఈ టైటిల్‌తోనే సినిమా పట్ల ఆసక్తి పెరిగింది. ఇటీవల విడుదలైన టైటిల్ పోస్టర్‌లో సత్యదేవ్ లుక్‌తో పాటు అనుమానం పెనుభూతం" అనే ట్యాగ్ లైన్ మరింత సస్పెన్స్ క్రియేట్ చేస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ని దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సోమవారం విడుదల చేశారు. నాకు




అనుమానం అనే భూతం పట్టింద్హి అంటూ ఆసక్తికరమై డైలాగ్‌తో టీజర్ స్టార్ట్ అవుతోంది. టీజర్ విడుదల అక్కడి నుంచి పలు విభిన్న గెటప్పుల్లో సత్యదేవ్ ఇరగదీశాడు. అసలు ఈ కథ ఆయన కోసమే పుట్టిందా అనిపించేలా ఉంది. ప్రతి గెటప్‌కి కరెక్ట్‌గా సూటయ్యాడు. టీజర్ చూస్తుంటే దీన్ని సైకలాజికల్ డ్రామాగా తెరకెక్కిస్తున్నట్లు అనిపిస్తోంది. ఈ టీజర్‌ని రిలీజ్ చేసిన రాజమౌళి "రావు బహదూర్ టీమ్‌కి విషెస్ చెబుతూ ట్వీట్ చేశారు. "సత్యదేవ్ ఎప్పటికప్పుడు ఎదుగుతూ అద్భుతమైన పాత్రలు పోషించడం చూస్తుంటే ఆనందంగా ఉంది. రావు బహదూర్ సినిమా కోసం ఆయనతో పాటు డైరెక్టర్ వెంకటేష్ మహాకు నా శుభాకాంక్షలు. ఈ సినిమా చూడటానికి ఆత్రుతగా ఎదురుచూస్తున్నాన్థు అని ట్వీట్‌లో పేర్కొన్నారు. జక్కన్న ట్వీట్‌కు స్పందించిన సత్యదేవ్..రాజమౌళి గారికి కృతజ్ఞతలు. తెలుగు సినిమా ఎంత దూరం వెళ్లగలదో మీరు చూపించారు. కోసం మీరిచ్చిన ఆశీర్వాదాలు మమ్మల్ని ఇంకా ఎత్తుకు చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకు నడిపిస్తాయి అని రిప్లై ఇచ్చారు.

# ప్రేయసితో సీక్రెట్‌గా రాహుల్ సిప్లిగంజ్ ఎంగేజ్‌మెంట్

**టాలీవుడ్, ఆగస్టు 18:** బిగ్‌బాస్ సీజన్3 టైటిల్ విన్నర్‌గా గుర్తింపు తెచ్చుకున్న గాయకుడు రాహుల్ సిప్లిగంజ్, ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటు నాటు పాటతో ఆస్కార్ గెలుచుకొని అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నాడు. తాజాగా ఆయన తన ప్రేయసి హరిణిరెడ్డితో నిశ్చితార్థం చేసుకున్నాడు. ఈ వేడుక హైదరాబాదులో అత్యంత సన్నిహితుల సమక్షంలో సింపుల్‌గా జరిగింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫొటోలు ఎంగేజ్‌మెంట్ కార్యక్రమం గురించి అధికారికంగా రాహుల్ లేదా ఆయన కుటుంబం ఎలాంటి ప్రకటన చేయకపోయినా, వేడుకకు సంబంధించిన కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో లీక్ అయ్యాయి. ఆ ఫొటోలు ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. రాహుల్ సాధారణంగా ప్రతి విషయాన్ని అభిమానులతో పంచుకునే వ్యక్తి అయినప్పటికీ, ఇంత ముఖ్యమైన జీవిత ఘట్టాన్ని రహస్యంగా ఉంచడం నెటిజన్లలో ఆసక్తికర చర్చకు దారితీసింది. కలర్‌ఫుల్‌గా మెరిసిన జంట ఎంగేజ్‌మెంట్ వేడుకలో రాహుల్-హరిణి రెడ్డి జంట ఆకట్టుకునే విధంగా మెరిసిపోయారు. కలర్‌ఫుల్ ట్రెడిషనల్ డ్రెస్సుల్లో వీరిద్దరూ చూడముచ్చటగా ఉన్నారని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. నిశ్చితార్థ ఫొటోలు చూసిన అభిమానులు, సినీ ప్రముఖులు రాహుల్ సిప్లిగంజ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. హరిణి రెడ్డి



వివరాలపై ఆసక్తి రాహుల్ ప్రేయసి హరిణిరెడ్డి గురించి పూర్తి సమాచారం ఇంకా బయటకు రాలేదు. ఆమె గురించి తెలుసుకోవాలనే ఆసక్తి అభిమానుల్లో ఎక్కువైంది. ఇక పెళ్లి తేదీపై అధికారిక ప్రకటన కోసం రాహుల్ అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఆస్కార్ గెలిచిన గాయకుడికి సీఎం గిఫ్ట్ రాహుల్ సిప్లిగంజ్ పేరు నాటు నాటు పాటతో దేశవ్యాప్తంగా మార్మోగింది. ఆపాటకు ఆస్కార్ అవార్డ్ రావడంతో తెలంగాణ గర్వకారణంగా నిలిచాడు. ఆ సందర్భంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు ప్రత్యేకంగా కోటి రూపాయల చెక్కు అందించారు.

# న్యూయార్క్‌లో సందడి చేసిన విజయ్‌రష్మిక



**టాలీవుడ్, ఆగస్టు18:** అమెరికాలోని న్యూయార్క్ నగరంలో నిర్వహించిన వార్షిక ఇండియా డే పరేడ్ ఈసారి కూడా అంగరంగ వైభవంగా జరిగింది. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో జరిగే ఈ పరేడ్ అమెరికాలోని అతిపెద్ద భారతీయ వేడుకగా గుర్తింపు పొందింది. వేలాదిమంది భారతీయులు ఈ కార్యక్రమానికి హాజరై జాతీయ గీతాలు పాడుతూ, దేశభక్తి నినాదాలతో వేడుకను మరింత రసవత్తరంగా మార్చారు. ప్రత్యేక అతిథులుగా రష్మిక-విజయ్ ఈ సారి పరేడ్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది సినీ జంట రష్మిక మందన్న మరియు విజయ్ దేవరకొండ .వీరిద్దరూ ప్రత్యేక అతిథులుగా హాజరై, భారతీయ సమాజంతో కలిసి స్వాతంత్ర్య వేడుకలో పాల్గొన్నారు. వారి ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అవుతున్నాయి. రిలేషన్ పుకార్ల నడుమ జంట హాజరు ఇటీవలి కాలంలో విజయ్ రష్మికల మధ్య సన్నిహిత సంబంధాలపై అనేక రూమర్స్ ప్రచారంలోకి వచ్చాయి. అలాంటి వాతావరణంలో వీరిద్దరూ ఒకే వేదికపై కనిపించడం అభిమానుల్లో ఆసక్తిని మరింతగా పెంచింది. కొత్త సినిమా ప్రాజెక్ట్‌పై ఆసక్తిగీత గోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాల ద్వారా ఇప్పటికే మంచి క్రేజ్ సొంతం చేసుకున్న ఈజంట మరోసారి కలిసినటించబోతున్నట్లు సమాచారం. రాహుల్ సంకృత్యాయన్ దర్శకత్వంలో, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకోనున్న ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# తొలిసారిగా బిగ్ బాస్ హౌస్‌లోకి తొలి ట్రాన్స్‌జెండర్ అథ్లెటిక్?

**టాలీవుడ్, ఆగస్టు18:** భారత క్రికెట్‌లో, గుర్తుండిపోయే ఆటగాళ్లు, కోచ్‌లు ఉన్నారు. అందులో ఒకరు భారత మాజీ క్రికెటర్, బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్. ఆయన కూతురు అనయ బంగర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. అనయ జీవితం ఒక ప్రత్యేక మలుపు తిప్పుకుంది. లింగమార్పిడి తర్వాత ఆమె కొత్తగా తనను పరిచయం చేసుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో ఆమె చేసిన ధైర్యం ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తోంది. ఇటీవల వరకు క్రికెట్ ఆడిన అనయ, మహిళా క్రికెట్ జట్టులో ఆడాలని కలలు కనేది. అయితే జీవితాన్ని తన నిజమైన కోణంలో చూడాలని అనుకున్న ఆమె, లింగమార్పిడి ద్వారా తనకు తానే కొత్త అవకాశాలను సృష్టించుకుంది. ఇది సామాజికంగా పెద్ద సవాలు అయినప్పటికీ, అనయ తన ధైర్యం, పట్టుదలతో ముందుకు సాగింది. ఈ నిర్ణయం ఆమెను మరింత బలంగా మార్చింది. బిగ్ బాస్ 19లో ప్రత్యేక ఆకర్షణ ఇక అనయ బంగర్ ఇప్పుడు మరో కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టనుంది. ఆగస్టు 24 నుంచి ప్రారంభమయ్యే బిగ్ బాస్ 19లో ఆమె పోటీదారుగా పాల్గొననుంది. ఇది బిగ్ బాస్ హౌస్‌లో ఒక కొత్త చరిత్ర సృష్టించనుంది. ఒక మాజీ క్రికెటర్ కూతురు, లింగమార్పిడి తర్వాత రియాలిటీ షోలో పాల్గొనడం చాలా ప్రత్యేకం. అనయ బిగ్ బాస్ హౌస్‌లోకి అడుగుపెట్టడం షోకి మరింత ఆకర్షణగా నిలుస్తుందని ఇప్పటికే అంచనా వేస్తున్నారు. నివేదిక ప్రకారం. ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ జట్లకు ప్రధాన కోచ్‌గా ఉన్న సంజయ్ బంగర్ కుమార్తె అనయ బంగర్. సల్మాన్ ఖాన్ హోస్ట్ చేస్తున్న ఈ పాపులర్ రియాలిటీ షో బిగ్ బాస్‌లో కనిపించనుంది. ఐసీసీ, బీసీసీఐకి రాసిన లేఖలో అనయ బంగర్ ఇలా






అన్నారు. కేవలం నిజాలను చెప్పడం గురించే "మొట్టమొదటిసారికి ట్రాన్స్ ఉమెన్ అథ్లెట్‌గా మారిన నా ప్రయాణానికి సంబంధించిన శాస్త్రీయ రిపోర్టులను అందరికీ చూపిస్తున్నాను. హార్మోన్ థెరపీ ప్రారంభించిన అనంతరం నా శరీరంలో చాలా మార్పులు వచ్చాయి. ఈ రిపోర్టులకు సంబంధించిన డేటా మొత్తం ఉంది. ఈ రిపోర్టును బీసీసీఐ, ఐసీసీకి పంపిస్తున్నాను. ఇది కేవలం నిజాలను చెప్పడం గురించే. ఎవరు అంగీకరించినా, లేకపోయానా పరవాలేదు. థాంక్యూ" అంటూ గతంలో అనయ బంగర్ చెప్పుకొచ్చింది. సైన్స్ ప్రకారం నేను మహిళల క్రికెట్ ఆడేందుకు అర్హురాలిని. ఇప్పుడు అసలు ప్రశ్న ఏంటంటే. ప్రపంచం ఈ నిజాన్ని వినడానికి సిద్ధంగా ఉందా?"అంటూ అనయ బంగర్ ప్రశ్నించారు. అనయ బంగర్ మొదట్లో ఆర్యన్ బంగర్ అనే పేరుతో క్రికెట్ ఆడేది. సర్ఫరాజ్ ఖాన్, యశస్వి జైస్వాల్ వంటి యువ క్రికెటర్లతో కలిసి జూనియర్ టోర్నమెంట్లలో పాల్గొంది. క్రికెట్ నుంచి రియాలిటీ షో వరకు ఆల్‌రౌండర్‌గా మంచి పేరు తెచ్చుకుంది. అనంతరం తన నిజమైన గుర్తింపును వెతుక్కుంటూ లింగ మార్పిడికి సిద్ధపడింది. 2021లో అనయ బంగర్ యునైటెడ్ కింగ్‌డమ్‌లో హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ ప్రారంభించి అబ్బాయి నుంచి అమ్మాయిగా మారింది. ఈ మార్పు ఆమె జీవితంలో ఎన్నో సవాళ్లను తీసుకొచ్చింది. ఈ ప్రయాణంలో తనకు వచ్చిన కష్టాలను సోషల్ మీడియా వేదికగా నిర్భయంగా పంచుకుంది. ఈ కఠినమైన ప్రయాణంలో ఆమె ధైర్యం, ఆత్మవిశ్వాసం ఎందరికో స్ఫూర్తినిచ్చాయి. బిగ్ బాస్ వంటి షోలో పాల్గొనడానికి అనయ బంగర్ సరైన వ్యక్తి అని చాలా మంది భావిస్తున్నారు. ఈ షోకు కావలసిన ధైర్యం, నిర్భఊయంగా మాట్లాడే తత్వం ఆమెలో ఉన్నాయని పేర్కొంటున్నారు. ఈ కొత్త ఫార్మాట్‌లో అనయ ఉంటే మరింత ఆసక్తికరంగా ఉంటుందని ప్రేక్షకులు ఆశిస్తున్నారు.